
RNI NO. APTEL/2006/18110

నిజామాబాద్





కామారెడ్డి

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

బుధవారం 21 -01-2026

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్. పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్.



నిజామాబాద్, జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి): ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా, సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని, తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలాఉండగా, ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపధ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని, నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించబడిన స్థలాలు కబ్జాకు గురైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ది పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాధ్యమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ, నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుం టామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, పులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పి.ఆర్.టీ యూ డైరీ ఆవిష్కరణ.



నిజామాబాద్ రూరల్ జనవరి 20 (ప్రజాగళం): పిఆర్ టీయూ 2026 డైరీని మోపాల్ మండల తహసిల్దార్ రేఖ, ఎంపీడీవో రాములు నాయక్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోపాల్ మండల పిఆర్టీయూ అధ్యక్షులు కొట్టూరు దేవదాస్, జడ్పీహెచవతీతీచస్ మోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోవింద్ , శ్రీనివాస్ , రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షులు మాధవి , రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్ , మండల అసోసియేట్ అధ్యక్షులు గోపాల్,పిఆర్ టీ యూ మండల సభ్యులు పాల్గొన్నారు.

## బాల్కొండలో బైక్ దొంగల అరెస్ట్ - నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



నిజామాబాద్ జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి): బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి నాలుగు బైక్?లను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మూర్ గ్రామీణ సీఐ జాన్ రెడ్డి, బాల్కొండ ఎస్?ఐ శైలేందర్ తెలిపారు. బస్సాపూర్ కూడలి వద్ద వాహన తనిఖీల సందర్భంగా పోలీసులను చూసి అనుమానాస్పదంగా ప్రవర్తించిన షేక్ ఇస్మాయిల్?ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆర్మూర్ మండలంలో ఒక ద్విచక్ర వాహనం అపహరించినట్లు ఒప్పుకున్నాడు. అలాగే మరో మూడు బైక్లను వివిధ ప్రాంతాల్లో దొంగిలించి విక్రయించినట్లు వెల్లడించాడు. ఈ చోరీలకు కోటగిరి మండలం జల్లపల్లి చెందిన ప్రదీప్ కుమార్ సహకరించినట్లు సమాచారం ఇవ్వడంతో అతడినీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి, చోరీకి గురైన వాహనాలను రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు.






**ప్రజాబాటలో రైతులు,వినియోగదారుల సమస్యలు తెలుసుకున్న అధికారులు.- విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా సూత్రాల కరపత్రాలను రైతులు,వినియోగదారులకు అందజేత. - విద్యుత్ ప్రమాదాలను గమనించి దూరంగా ఉండాలి.-రాజాబాటలో రైతులు,విద్యుత్ వినియోగదారులకు బోధన్ విద్యుత్ శాఖ ఎడిఈ.కె.నగేష్ కుమార్ అవగాహన.**

బోధన్ ప్రతినిధి,జనవరి 20: (ప్రజా గళం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం..విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్ర మంలో భాగంగా మంగళవారం బోధన్ టౌన్ 1 సెక్షన్ లోని,జెడ్ 1 జోన్,రాకాసిపేటలో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో బోధన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ కె.నగేష్ కుమార్, మాట్లాడుతూ,ప్రజల వద్దకే అధికారులు వచ్చి,వినియోగదారుల,రైతుల విద్యుత్ సమస్యలు తెలుసుకో వడం జరిగింది అని అన్నారు.కొన్నిశీటిని సత్వరం పరిష్కరించి, మిగతా వాటికీ అవసరమైన సామగ్రీ కొరకు అంచనాలు, ఎస్టిమేట్ లు తయారు చేసి త్వర లో పరిష్కరిస్తామని తెలిపారు, కంటికి కనపడని విద్యు త్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి అని సూచిం చారు.అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు తెలియచేసి,విద్యుత్ ప్రమాదాల నివారించడానికి,భద్రతా సూత్రాల కరపత్రాలు రైతులు, వినియోగదారులకు అందచేసారు.ప్రతి ఇంట్లో రైతులు బోర్ మోటార్ ల వద్ద,తప్పనిసరిగా ఎర్తింగ్,సర్క్యూట్ బ్రేకర్లు ఏర్పాటు చేసుకోవాలని,విద్యుత్ షాక్ తో ప్రాణా లు పోకుండా కాపాడుకోవాలని అయన అవగాహన కల్పించారు.తడి చేతులతో విద్యుత్ స్వీచ్ లు,బోర్ మోటార్ స్టార్టర్ లు అన్,ఆఫ్ చేయరాదు అని,ఐఎస్ ఐ నాణ్యత కలిగిన విద్యుత్ పరికరాలు,మోటార్ లు, కెపాసిటర్ లు వాడాలి అని,విద్యుత్ వినియోగదారు లు,మొబైల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి మాట్లాడకూడదని సూచించారు.ఇనుముతో చేసిన కూలర్ ఆన్ లో ఉన్నప్పుడు నీరు పోయకూడదని,ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు,తెగిపడిన విద్యుత్ వైర్లు,లూస్ లైన్లు,వంగిన స్తంభాలు,లో వోల్టేజ్ సమస్యలు,కాలీపోయిన మీటర్లు,స్టక్ అప్ అయిన మీటర్లు,ఎత్తు తక్కువ ఉన్న ట్రాన్స్ ఫార్మర్ గద్దెలు,విరి గిన స్తంభాలు,చెట్టుకొమ్మలు లైన్ లకు తగలడం వంటి చేయకూడదని ఏడిఈ.నాగేష్ కుమార్ రైతులకు,విని యోగదారులకు వివరించారు.పైన పేర్కొన్న వాటిలో ప్రమాదకరంగా ఉంటే విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి తెలిజేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ట్రాన్స్ ఫార్మర్లు ఫెయిల్ అయిన వాటిని డిపార్ట్మెంట్ వాహనములోనే రిపేర్ చేయించి తిరిగి ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఏవైనా విద్యుత్తు సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కాల్ చేసి తమ సమస్యలను తెలుపాలని సూచించారు.

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలోగల నూతన 33/11 కెవి. సబ్ స్టేషన్ విద్యుత్ ఉపకేంద్రం టౌన్ 1 సెక్షన్ లో సబ్ స్టేషన్ స్విచ్ యాడ్ మార్కింగ్ చేసి,ముగ్గు పోయడం, ఎక్స్యూటివ్ ఇంజనీర్, సివిల్ కొమ్మిరెడ్డి స్వామి, మార్కింగ్ పర్యవేక్షణ చేయడం జరిగింది అని,బోధన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ కె.నగేష్ కుమార్ తెలిపా రు,ఆచన్ పల్లి సబ్ స్టేషన్ మార్కింగ్ కార్యక్రమంలో ఎడిఈ.కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్,సబ్ ఇంజనీర్ సంతోష్,పెంటయ్య చారి,నర్సింలు,ఫోర్ మెన్ లు, జనార్దన్,రాజేంద్ర, రమేష్,లైన్ ఇన్స్పెక్టర్ లు,లైన్ మాన్ లు,అసిస్టెంట్ లైన్ మెన్ లు,వినియోగదారులు, రైతులు,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హున్సా జంక్షన్ బ్లాక్ స్పాట్ వద్ద 'అరైవ్ అలైవ్' అవగాహన.




**రోడ్డు భద్రత పాటిస్తే ప్రాణాలు సురక్షితం - బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు - ప్రమాదాల నివా రణే లక్ష్యంగా బ్లాక్ స్పాట్స్,యువత ట్రాఫిక్ నియమా లు పాటిస్తే అనేక ప్రాణాలు రక్షించవచ్చు - రూరల్ సిఐ విజయ్ బాబు స్పష్టం.**

బోధన్ ప్రతినిధి,జనవరి 20:(ప్రజాగళం) నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు, బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా,పోలీసు శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న"అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీలో భాగంగా మంగళవారం ప్రమాదకర ప్రాంతాల అవగాహన(బ్లాక్ స్పాట్స్ డే)దినం ను నిర్వహించారు.సాలూర మండలం హున్సా జంక్షన్ బ్లాక్ స్పాట్ వద్ద ఘనంగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు మాట్లాడుతూ,ప్రమాదాలకు ఎక్కువగా గురయ్యే ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు,ప్రయాణికు లు,స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ,ప్రమా దాలకు గల కారణాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం,వాహనాల కు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండటం,హెల్మెట్ ధరిం చడం,సీట్?బెల్ట్ వినియోగం ఎంతో కీలకమని పేర్కొన్నా రు.మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని,అలాగే అధిక వేగం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ముఖ్యం గా యువత ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను అలవరుచుకుని,రోడ్డు భద్రతకు తోడ్పడాలని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎసచవతీతీచ మచ్చేందర్ రెడ్డి,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది,స్థానిక ప్రజ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రోడ్డు భద్రతపై సమాజంలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

**పాంగ్ర-బోర్గం(పి)లో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**బీజేపీ దేశాన్ని అమ్మేస్తోందని విమర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి..**

2లో

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
21-01-2026



# ఉక్కు మహిళ ఇందిరాగాంధీ విగ్రహా ఆవిష్కరణ చారిత్రాత్మకం:

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..

కామారెడ్డి జనవరి 20( ప్రజాగళం ప్రతినిధి) కామారెడ్డి ఇందిరమ్మ చౌక్ వద్ద మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ విగ్రహాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశ ప్రయోజనాల కోసం సాహసోపేతమైన, దృఢమైన నిర్ణయాలు తీసుకున్న మహానేత ఇందిరాగాంధీ అని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ ద్వారా సామాన్య ప్రజలకు ఆర్థిక శక్తిని అందించారని, దేశానికి దశ, దిశ చూపిన దూరదృష్టి గల నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచారని అన్నారు. అపూర్వమైన చరిష్మా, సమ్మోహన శక్తి కలిగిన నాయకురాలిగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీ--నెహ్రూ కుటుంబం త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. బీజేపీ అనైతిక రాజకీయాలకు పాల్పడుతూ గాంధీ--నెహ్రూ కుటుంబ చరిత్రను చెరిపివేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని అమలు చేయాలనే ఆలోచనతో కులం, మతం పేరుతో దేశాన్ని విభజించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం మహిళలను కేంద్రంగా చేసుకుని పాలన సాగిస్తోందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.

# కాలుష్య సమస్యల పరిష్కారమే లక్ష్యం: 35వ డివిజన్ నుంచి కాంగ్రెస్ టికెట్‌కు కోనేరు సాయికుమార్ దరఖాస్తు



నిజామాబాద్ జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ జరిగింది. ఈ సందర్భంగా 35వ డివిజన్ (జనరల్) నుంచి పోటీ చేసేందుకు కోనేరు సాయికుమార్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణకు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమానికి కాలుష్య బాధితుల సంఘం సభ్యులు హాజరై మద్దతు ప్రకటించారు. పరిశ్రమలు, రైస్ మిల్లులు, రైల్వే కార్యకలాపాల వల్ల గత రెండు దశాబ్దాలుగా ఎదురవుతున్న కాలుష్య సమస్యలపై పోరాటం చేస్తున్నామని వారు తెలిపారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే గూడ్స్ వ్యాగన్ల రాకపోకల వల్ల తీవ్ర దుమ్ము ధూళి సమస్య ఏర్పడుతోందని, ఈ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్‌లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివాసితుల విజ్ఞప్తిని చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కౌన్సిల్‌లో సమస్యలపై గట్టిగా పోరాడగల నాయకుడిగా కోనేరు సాయికుమార్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరారు.

# రైతులకు తోడ్పడేలా డిప్లొమా కోర్సును సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్, జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి): ఇన్‌పుట్ డీలర్లు డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ కోర్సును చక్కగా నేర్చుకుని రైతులకు సరైన మార్గనిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. డిచ్‌పల్లి మండలం బర్దీపూర్ రైతు వేదికలో ఏడాది పాటు నిర్వహించనున్న ఈ డిప్లొమా శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొలి బ్యాచ్?కు ఎంపికైన 40 మంది ఇన్‌పుట్ డీలర్లను కలెక్టర్ పరిచయం చేసుకుని, వారి ఆసక్తిని తెలుసుకున్నారు. వ్యవసాయాధారిత జిల్లా అయిన నిజామాబాద్‌కు ఈ కోర్సు ఎంతో కీలకమని, శిక్షణ పూర్తి చేసిన వారికి డిప్లొమా సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల సరైన వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి, నష్టాలను తగ్గించడంలో ఇన్‌పుట్ డీలర్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పథక సంచాలకులు తిరుమల ప్రసాద్, సహాయ సంచాలకులు దైవగ్లోరి, కోర్సు సమన్వయకర్త డి. అమరేశ్, రైతు శిక్షణ కేంద్రం డీ.డీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం ఖాయం: ఎంపీ అరవింద్ ధర్మపురి

నిజామాబాద్, జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి) నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నిజామాబాద్ లోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఒక్క కార్పొరేటర్ సీటు అయినా గెలుస్తుందా అని సవాల్ విసిరారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఎంఐఎం పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకోవాలని ప్రయత్నిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇకపై నిజామాబాద్ రాజకీయాల్లో పరిస్థితి పూర్తిగా మారిందని, ఈ ఎన్నికల్లో పోరు ప్రధానంగా బీజేపీ, ఎంఐఎం పార్టీల మధ్యే జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతో ఈసారి మేయర్ స్థానం బీజేపీకే దక్కడం ఖాయమని అన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారమే బీజేపీ అజెండాగా ముందుకు సాగుతోందని తెలిపారు. నిజామాబాద్ నగరానికి 'ఇందూర్' అనే పేరు పెట్టడం తప్పకుండా నెరవేరుతుందని ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. గతంలో ఇందూరును నిజామాబాద్‌గా మార్చిన




నిజాం నిరంకుశ పాలనకు ప్రజలు ఇప్పటికే స్వస్తి పలికారని, హిందువుల మనోభావాలను అవమానపరిచిన వారిని ప్రజలు రాజకీయంగా తరిమికొట్టడం ఖాయమన్నారు. ఈ ఎన్నికల్లో ఇందూరు ప్రజలే సరైన బుద్ధి చెబుతూ అభివృద్ధి పథంలో నడిపించే బీజేపీకి అండగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని, మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో నిజామాబాద్?ను రాష్ట్రంలోనే మోడల్ నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ పత్రికా సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిష్పక్షపాత జర్నలిజానికి కార్మిక చరిత్ర నిదర్శనం: ఎంపీ ధర్మపురి అర్వింద్




నిజామాబాద్ జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి)నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్మిక చరిత్ర దినపత్రిక వార్షిక క్యాలెండర్?ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక చరిత్ర దినపత్రిక పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ భావనతో వార్తలను సేకరించి, నిష్పక్షపాతంగా ప్రచురిస్తూ వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రశంసించారు. కార్మిక చరిత్ర దినపత్రిక ఎడిటర్ టి. హరికృష్ణను, అలాగే దినపత్రిక సిబ్బందిని ఎంపీ అభినందించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ బాధ్యతాయుతమైన జర్నలిజం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కొక్కు రవికుమార్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాంగ్ర-బోర్గం(పి)లో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

## బీజేపీ దేశాన్ని అమ్మేస్తోందని విమర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి..

నిజామాబాద్, జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి) బీజేపీ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి విమర్శించారు. మాధవ నగర్, పాంగ్ర, బోర్గం(పి) డివిజన్ల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని పాంగ్ర, బోర్గం(పి) ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం మొత్తం రూ.2 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఇందులో పాంగ్రకు రూ.1 కోటి, బోర్గం(పి)కు రూ.1 కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు పట్టించుకోని ఈ ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలోనే అభివృద్ధి దిశగా నడిపించిందని, మహిళల సంక్షేమం, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్, రైతు రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు



అందుతున్నాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి: పోలీస్ అధికారులకు కమిషనర్ సాయి చైతన్య ఆదేశాలు

నిజామాబాద్ జనవరి 20 ( ప్రజాగళం ప్రతినిధి) రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహించిన నెలవారి సమీక్ష సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పెండింగ్ కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, ముఖ్యంగా పోక్సో, గ్రేవ్ కేసుల్లో వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలపై 1930 హెల్ప్‌లైన్, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. రోడ్డు



ప్రమాదాల నివారణకు (Arrive Alive) కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, డ్రంకన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, పునరావృత నేరస్తులపై పీడీ యాక్ట్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ పెంచి ప్రజల్లో భద్రతాభావం కలిగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ, ఏసీపీలు, సీఐలు, ఎస లు, సైబర్ క్రైమ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.